ప్రతిపక్షం

www.prathipaksham.in

గురువారం 30.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 219 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



ఐసీసీ ర్యాంకులలో రోహిత్ శర్మ వరల్డ్ రికార్డ్ **12**



ఖమ్మంలో ఈదురుగాలుల జోరు



చెరువును తలపించిన హన్మకొండ బస్టాండ్

తెలంగాణపై మొంథా పడగ

రాష్ట్రమంతా కుండపోత వానలు.. స్తంభించిన జనజీవనం

- పొంగి పొరలుతున్న వాగులు, వంకలు
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- రహదారుల పైకి చేరిన వరద నీరు
- వరి, పత్తి తదితర పంటలకు తీవ్ర నష్టం
- కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం
- రైతుల ఆరుగాలం శ్రమ వరద నీటి పాలు
- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- పలు రహదారులను మూసేసిన అధికారులు
- కీలక మార్గాలలో ప్రధాన రైళ్ల నిలిపివేత
- పలు జిల్లాలో పాఠశాలలకు సెలవులు
- ఎక్కడిక్కడ జాగ్రత్తలు తీసుకున్న యత్రాంగం

హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అత్యంత భారీ వర్షా లు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కూడా ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం-– మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యా తండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. బుధవారం సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. మొంథా తుఫాను ప్రభావంతో కుండపోత వర్షా లు కురుస్తున్నాయి. దీంతో గురువారం పలు జిల్లాలలోని విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు.

కత్తుల లక్ష్మారెడ్డి, ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 29: మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలలో కుండపోత వానలు పడుతున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా జనజీవనం స్తంభించింది. పలు జిల్లాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు చేరడంతో వాహనాలు నిలిచిపోయాయి. భారీ వర్షాలకు వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసేశారు. వరంగల్ లోని శివనగర్, సమ్మయ్యనగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్ రోడ్, బట్టల బజార్ రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు భారీగా నిలిచింది. శివనగర్ లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపించింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హన్మకొండ కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్ నెంబర్ కు ఫోన్ చేయాలని అధికార యంత్రాంగం సూచించింది. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. తెలంగాణలో పలు జిల్లాలలో కురుస్తున్న వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల వాగులు రహదారి వంతెనపై నుంచి ఉధృతంగా పారుతున్నాయి. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై రహదారుల వెంట రాకపోకలను

..:: మిగతా 2లో

ఉత్తర తెలంగాణ గడగడ

- లోయర్, మధ్య మానేరు ఫుల్
- పొంగుతున్న మానేరు, వాగులు, చెరువులు
- ఇండ్ల లోకి చేరిన వరద, కూలిన పాత ఇండ్లు

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్

అక్టోబర్ -29: బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో బుధవారం

క్షేత్ర స్థాయిలో ఉండండి

అనుక్షణం అప్రమత్తతో వ్యవహరించండి

- ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి
- మొంథా తుఫాను గండం తొలగే వరకు పదిలం
- కొనుగోలు కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలి
- వాగులు పొంగుతున్నందున జాగ్రత్తలు తీసుకోండి
- ప్రమాదమనుకుంటే రాకపోకలు నిలిపేయండి
- ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో మెలగాలి
- కలెక్టర్లు, ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలి
- ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం కలగకూడదు
- దోమలు, అంటు వ్యాధులు ప్రబలకుండా చూడండి
- సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 29 : మొంథా తుపాన్ ప్రభావం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం అధికారులను ఆరా తీశారు. వరి కోతల సమయంకావడం, పలుచోట్ల కల్లాలలో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుఫాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాలలో అధికంగా ఉండడం, హైదరాబాద్ సహా ఇతర జిల్లాలలోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతి మడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడం, పలు రైళ్లను దక్షిణ

..:: మిగతా 2లో



మహబూబాబాద్ జిల్లాలో రైల్వే ట్రాక్ పై చేరిన వరద నీరు



సిద్దిపేటలో వరద నీటిలో వాహనాల రాకపోకలు



ఎల్ఎండీ గేట్లు ఎత్తుతున్న అధికారులు

బీసీ కోటా సాధించేందుకు రథయాత్ర

- అవసరమైతే దేశవ్యాప్త ఆందోళనలు
- రిజర్వేషన్ సాధించే దాకా విశ్రమించేది లేదు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య
- పట్టు వీడకుండా ఉండేలా బీసీ జేఏసీ వ్యూహం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 29 : బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ర్యాగ కృష్ణయ్య మరో పోరాటానికి సిద్ధం

..:: మిగతా 2లో





మరో 21 మంది మావోయిస్టులు లొంగుబాటు

బీజాపుర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారని పోలీసులు తెలిపారు. వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారని కూడా చెప్పారు. ఈ నెల 26న లొంగిపోయిన కాంకేర్ జిల్లాకు చెందిన 21మంది మావోయిస్టులను పోలీసులు బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు.

..:: 11లో

కేబినెట్‌లోకి అజారుద్దీన్

- రేపు తెలంగాణ కేబినెట్ విస్తరణ
- అనుమతించిన ఏఐసీసీ పెద్దలు
- ఎమ్మెల్సీ ప్రతిపాదన గవర్నర్ వద్ద పెండింగ్
- ఆమోదం రాకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 29 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనే దాని మీద స్పష్టత లేదు. మంత్రివర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో

..:: మిగతా 2లో





భారత్-జపాన్ సంబంధాలు బలోపేతం

భారత్-జపాన్ మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని భారత ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగాలలో సంబంధాలను మెరుగుపరుస్తామని చెప్పారు.


11



'వందేభారత్ స్లీపర్ రైలు' సిద్ధం

దేశంలో మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ రైలు ప్రారంభానికి సిద్ధమవుతోంది. భారత రైల్వే ఈ స్లీపర్ రైలును అత్యానిధునిక హంగులతో తీర్చిదిద్దింది.

11



సూపర్ స్టార్ రజనీకాంత్ కెరీర్ ముగింపు!

రజనీకాంత్ ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి, శాశ్వతంగా సినీ కెరీర్ నుండి తప్పుకొని, హిమాలయాలలో శేష జీవితాన్ని గడపాలని ఆయన నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.

11



తమిళనాడులో భారీ 'ఉద్యోగ' కుంభకోణం

తమిళనాడులో భారీ జాబ్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. రూ. 35 లక్షల చొప్పున లంచం తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నారనే విషయం తాజాగా బయటపడింది.

11